రామచంద్రశతకము

SL NO: 627

13588

నవరత్నమంజరి

అను

రామచంద్రశతకము

ఇది

కృష్ణారాయపురం బోర్డుస్కూలు

1వ అసిస్టెంటు మాష్టరగు

ఆర్యసోమయాజుల

అప్పన్నచే

విరచితము.

మొదటికూర్పు 500 ప్రతులు.

లానోట్సుముద్రాక్షరశాల

పార్వతీపురం.

1913.

దీనివెల] [రు. 0-1-0.

శ్రీ

నవరత్నమంజరి

అను

రామచంద్ర శతకము.

ఇది

కృష్ణారాయపురం బోర్డుస్కూలు
1వ అసిస్టెంటు మాష్టరగు
ఆర్యసోమయాజుల
అప్పన్నచే
విరచితము.

మొదటికూర్పు 500 ప్రతులు.

లానోట్సు ముద్రాక్షరశాల
పార్వతీపురం.
1913.

దీనివెల రు. 0-1-0.

శ్రీరస్తు.

చ॥ అనిశము దైవభక్తియును నార్యసపర్యయుఁ గల్గునట్టి
నా। జనకుని మాతృదేవతను సన్నుతులొప్ప నమ
స్కరించి స। జ్జనసుతుఁడౌ మదగ్రజుని సారెకు మ్రొ
క్కి రచించినాఁడ న। ల్పనయము వాఁడ నీకృతి నిఁబంధి
తవర్యులనుగ్రహింపుఁడీ॥

సీ॥ అరయ నందాపుర శాఖ్యాగ్రహారములలో నగ్రనా
మధేయము నొసఁగి దనరు। నొంటు లక్ష్మీపురాగ్ర్య నివాస
యమున లరు నజ్జాడ శ్రీయాదిభట్ల। వంశపాథోధి
వాత్మకుండైత గుశ్రీరామశర్మ బ్రసిద్ధయశుఁడు। నను
భరద్వాజగోత్రుని యార్యసోమయాజులకులజుని నిజ
కుల గురువుల॥ గీ॥ కూటమునఁ జేరు నప్పనాఖ్యుని పదము
దమున। రహి నిబిలిపించి మత్కృత రామచంద్ర। శత
కమును నవరత్నమంజరియనఁగ। నలరు ... నిని విని
తృప్తి నచ్చువేయ। ధనమొసంగిన బ్రకటీకృతంబు
నయ్యె॥

శ్రీ

శ్రీరామాయనమః

శ్రీగణేశాయనమః॥ శ్రీశారదాంబాయైనమః

శుభమస్తు; అవిఘ్నమస్తు.

నవరత్నమంజరియను

రామచంద్రశతకము.

ఆ॥ వె. శ్రీలొసంగుఁదమ్మిచూలినెమ్మోముద। మ్మలసటిం
చునాటవెలఁదిసతము।విభవజితమహేంద్రపృథువిక్ర
మోపేంద్ర। రమ్యసుగుణసాంద్ర రామచంద్ర॥ 1

ఆ॥ వె. పెద్దపెద్దకవులుబెక్కుతెరంగులఁ। గృతులొసంగ
గాంటివతిశయముగ। నుడుతభక్తిరీతి నొసఁగెదనీకృ
తి॥రమ్య 2

ఆ॥ వె. పదపదార్థములును ప్రాసయతిగణాది। లక్షణము
లుకావ్యలక్షణమ్ము। లెఱుఁగభక్తితోడనీకృతిఁజెప్పఁగిం
తు॥రమ్య 3

ఆ॥ వె. చదువుచున్నగానిచపలత్వముననాడు। భక్తి
లుపుకొరకుయుక్తమన్ని। శతకమొకటినీకు సద్భక్తిన
ర్పింతు॥రమ్య 4

ఆ॥ వె. కాల్వలోనినీరుగంగలోఁబడిపావ। నత్వమొందుఁదుదని
తనాదుకృతియు। నీదుపేరునుంటనిక్కముగఁగాదె॥
రమ్య 5

ఆ॥వె. బాణకాళిదాసభవభూతిభారవి। ప్రముఖకవులరీ
తియమరకున్న। భక్తితోడనిన్ను ప్రణుతింపగోర
యా నా॥ రమ్య 6

ఆ॥వె. తేనెలొల్కఁగవితఁదీయని మాటలఁ। జెప్పవల
యురసమాచిప్పిలంగ। ముదిరెనేనిముంజముదిరినగతి
యగును॥ రమ్య 7

ఆ॥వె. కవితఁజెప్పిసకలకవివరేణ్యులమెప్పు। జెందనేరితర
ముక్తిచిత్రలమున। రసికవరుఁడవీవు రసమున్నఁగైకొ
మ్ము॥ రమ్య 8

ఆ॥వె. గొప్పకొరకుకవితఁజెప్పలేవోదేవ। భక్తిఁజూప
నెంచిపద్యములను। వ్రాసినాఁడఁగాన వ్రాసిగాఁజే
యుము॥ రమ్య 9

ఆ॥వె. పద్యసమితిలోనభక్తియురక్తియుఁ। గలిగిమృదు
లభావలలితకవిత। యుండవలెనుగాని యుత్ప్రజృంభ
ణమేల॥ రమ్య 10

ఆ॥వె. భక్తిరసముఁజూపపద్యశతమ్మును। హారమొక్కటి
యుపహారమిదియె। కంఠమందుదాల్చి కరుణఁజూడు
మునన్ను॥ రమ్య 11

ఆ॥వె. ఒక్కపసిడితోడపెక్కుభూషణములు। సల్పువట్లు
నీదుచరితములను। కవులనేకగతులు కల్పించివ్రాసి
రి॥ రమ్య 12

ఆ॥వె. కవితయొక్క రసముఁ గాంచి యానందించి। గార
వించునట్టి భూరమణులు। కలుగకున్న భువిని కవిత్వమున
ఫలమేమి॥ రమ్య 13

ఆ॥వె. తెలియనట్టివారు భళి సెబాసన్నను। కవిత కేమిఫల
ముగలదు దాన। రసికులంసి లేను రసమన్న మేల్గాదె॥
రమ్య 14

ఆ॥వె. రవికులంబునందు ప్రభవించి ఘనుడవై। దుష్టదా
నవులను దునిమినట్టి। నీదు చరిత మన్న నే నెంతవాడ
ను॥ రమ్య 15

ఆ॥వె. కష్టమనుచు మంచికర్మలవిడనాడి। దుష్టపనులఁ జే
యఁదొడగినాఁడ। నిట్టిపాపకర్ము నెట్లు రక్షించెదో॥
రమ్య 16

ఆ॥వె. క్రూరచిత్తులగుచుఁ గారియలను బెట్టు। కాలయ
ముని బంట్లపాలనన్ను। ద్రోయకుండ నను గతినీయవే కరు
ణించి॥ రమ్య 17

ఆ॥వె. శత్రువైన వచ్చి శరణన్నఁ గాపాడు। బిరుదుఁ దా
ల్చునిన్ను శరణఁ దూర। చెప్పలెన్న నేల బిడ్డనిగాఁ జూ
డు॥ రమ్య 18

ఆ॥వె. భక్తియైన లేక పగనయినవగనైన। హరిముకుంద
కేశవాచ్యుతుండ। యనుచుఁ బలుకు జనుల కబ్బును
గదముక్తి॥ రమ్య 19

ఆ॥వె. భక్తిచేతనిన్ను (బల) రుగానిఁగొల్వ। శక్తి లేదుగా
సహింటంచు। నిన్ను వేడినాఁడ నీచిత్తమామీఁద ॥
రమ్య 20

ఆ॥వె. సురులకైన నిన్ను దరహసానెపర్చింప। మానవుండ
నాదుమాటకేమి। నైనభక్తితోడ ననిశంబునుతి
యింతు॥ రమ్య 21

ఆ॥వె. లచ్చితోఁడఁగూడి ముచ్చటలాడుచు। మరచినా
వ? లోకమందుఁడనుచు। దలఁచినావ? నీకుదయ
రాదునామీఁద॥ రమ్య 22

ఆ॥వె. సృష్టిసేయనేల? నిట్టిమానవకోటిఁ। బెంచనేల? పి
డపఁద్రుంచనేల?। యిట్లు సర్పకస్త మమిసేసితివీవు॥
రమ్య 23

ఆ॥వె. నిన్ను బింబమువేల్పు నన్ను బోలినపాపి। నేన్నసున్న
గాననిరుపురకును। జోడుకూడనేని చోద్యంబుగా
నుండు॥ రమ్య 24

ఆ॥వె. పతితపావనుఁడవు పరమాత్ముఁడవునీవు। బాలకుం
డనేనుప్రస్తుతింప। నెంతవాఁడనయ్యాయికనైననను
నోము॥ రమ్య 25

ఆ॥వె. పిలుచుచున్నకొలది బిట్టుబిగిసెదేల?। తుట్టతుద
కుమునకురట్టిదేల?। కష్టపెట్టి పిదప కరుణించు టది
యేల?॥ రమ్య 26

ఆ॥ వె. నేతిబీరరీతిఖ్యాతిమాత్రమెకాని। ప్రాతపడెను నీ
దుపతితపావ। నాఖ్యనన్నుఁబ్రోవ నదియథార్థంబగా
ను॥ రమ్య 27

ఆ॥ వె. గొప్పవాఁడవీవు తప్పుతోఁబ్రోవలెఁబ్రోవ। మంచికా
దువేయుమాటలేల?। తప్పకుండ నన్నుఁదయతోడ
గాపాడు॥ రమ్య 28

ఆ॥ వె. లంచమీయఁదలఁచ కొంచమైనను లేదు। మంచి
కర్మఁజేయుమనసురాదు। ఎట్లునన్నుఁబ్రోవ నెంచితి
[illegible]మీరాఁడ॥ రమ్య 29

ఆ॥ వె. నీటిబుగ్గలట్లు నీమాయలోఁబుట్టి। గిట్టుచుండు
ట్లు నట్టిబ్రాఁడు। కల్లగాఁదోఁచుఁగాదెజగంబెల్ల॥
రమ్య 30

ఆ॥ వె. ముందుగాననేతి మూఁపట్టిలోమున్ని। కానిపనుల
జేయఁబూనుకొంటి। గాని నీదుభక్తిఁ గన్నైతినో.
కృత॥ రమ్య 31

ఆ॥ వె. ఎంతవేఁడుకొన్నఁబంతమేటికిదేవ। చింతలెల్లబాపి
శీఘ్రముగను। సంతసమునసీదు సందర్శనమ్మిమ్ము॥
రమ్య 32

ఆ॥ వె. దోసమంచెఱింగి రోసంబుపెంపునఁ। జెడ్డపనులనె
ల్ల జేసినాఁడ। చెడ్డలెన్న నేల బిడ్డనిగాఁజూడు। రమ్య
సుగుణసాంద్ర రామచంద్ర॥ 33

ఆ॥వె. భక్తజనులకీవు బాధలులేకుండఁ। గాచువాఁడవ
నుచుఖ్యాతికలదు। భక్తజనుఁడనన్ను బాలింపుమో
దేవ॥ రమ్య 34

ఆ॥వె. నిన్ను నమ్ము వారి కెన్నఁడేలోపంబు। రాదటంచుబు
ధులు రహినిబలుకఁ। బెక్కుసార్లు నేను వినికొల్వదొ
రకొంటి॥ రమ్య 35

ఆ॥వె. దానధర్మములకు ధనమించుకయు లేదు। కష్టము
లకుమనసు నిష్టపడదు। తీర్థములకుఁబోవఁదీరుబడేకా
దు॥ రమ్య 36

ఆ॥వె. జలధిఁబోలునట్టి సంసారమునమున్గి। తెన్నుగాన
లేకయున్నవాఁడ। ధీవరాళిమెచ్చఁగైవల్యతటిఁ జే
ర్చు॥ రమ్య 37

ఆ॥వె. శంక లేలయింక శరణంటి కాపాడు। నిన్నె నమ్మినాఁడ
నన్ను జూడు। పాపకర్ముఁడనెడి కోపమువిడనాడు॥ ర
మ్య 38

ఆ॥వె. నీదుకరుణగల్గ నిక్కంబుగా నేను। జంకనయ్యయ
ముని వంక వారు। వచ్చునెతలనైన వాసుదేవము
కుంద॥ రమ్య 39

ఆ॥వె. స్నానములనుమంచి జపములఁదపముల। నున్న జు
ట్టినాఁడ నిన్నె మదిని। నమ్మినాఁడఁగాన నామీఁదనెన
రుంచు॥ రమ్య 40

ఆ॥ వె. నీదుకీర్తి భువిని నింపుటకై నేనుఁ। బూనుకొంటిన
న్నుఁ బ్రోవుమయ్య। లేనియెడల మేలు లేదునీకంతె
న॥ రమ్య 41

ఆ॥ వె. ధరను నేనొనర్చు దుర్గుణ్యముల నెల్లఁ। బాపి నీదుక
రుణఁ బ్రోవుమయ్య। పాపకర్ముఁడనుచు గోపింప వీల
య్య॥ రమ్య 42

ఆ॥ వె. పెక్కువేల్పులుండ నిక్కంబుగా నిన్ను। నమ్మినాఁ
డ నాడు నెమ్మనమునఁ। గాన నన్ను విడువ బూనుట మే
ల్గాదు॥ రమ్య 43

ఆ॥ వె. ఎవఁడొ పీడఁ బెట్టంచు నెదనెంచఁబోకయ్య। నన్ను భ
క్తుఁడనుచు నెన్నవయ్య। కవులతో పొగడగలు గలుగుట
మేలయ్య॥ రమ్య 44

ఆ॥ వె. ఖలుఁడటంచు నన్ను [illegible] కుమయ్య। [illegible]
నుచు నాదు బాధ లెల్ల। [illegible]
య్య॥ రమ్య 45

ఆ॥ వె. నీవె జగతి నెల్ల నిక్కంబుగా [illegible]। [illegible]
ల్కుచుండెడి [illegible] తులు। వాడ మేల [illegible] నన్న [illegible]
తండ్రి॥ రమ్య 46

ఆ॥ వె. చాలుఁ జాలు నన్ను శ్రమపెట్టకిఁక నీవు। జాలిఁ గొను
ము నీదు స్వాంతమందు। వాడ [illegible] నేల వనమాలి [illegible]
పఁజూడు॥ రమ్య 47

ఆ॥వె. సందులందుదూరు పెందుకునీవంటి। గొప్పవారల
కిదిమెప్పుగాదు। ఎందుడాగియున్న నందెనిఁగన్గొం
దు॥ రమ్య 48

ఆ॥వె. వంతనొందినిన్ను దంతివేడుకొనంగ। గరుణతోడ
దానిగాచినట్లు। నన్నుఁగావరాదొ నామీఁదదయరా
దొ॥ రమ్య 49

ఆ॥వె. ఒక్కశశికిఁబెక్కుచుక్కలైననుగాని। సాటిరాని
రీతిజగతిలోన। నిన్నుఁబోలువేల్పులెన్నంగలేరయ్య॥
రమ్య 50

ఆ॥వె. చేపొడటుకులిచ్చు క్షితిదేవునకునీవు। హెచ్చుగా
నులచ్చినిచ్చినావు। విలువలేనియాటవెలదికేమిచ్చె
దో॥ రమ్య 51

ఆ॥వె. కవులపద్యములకుఁగఠినాత్ములైనను। మెచ్చుకొ
నుచుధనములిచ్చుకొందు। గాని నిన్నుఁబొగడకా
సైనసీయవు॥ రమ్య 52

ఆ॥వె. ధనముదాన్యములను దానమీశకున్న। ముక్తి
నైనసీయశక్తిలేదె। చేతకాదటంచుచెప్పరాదేమొం
దు॥ రమ్య 53

ఆ॥వె॥దూరమునకుకొండదోచునద్దమురీతిఁ। గాని చెంత
కేగగఠినశిలలె। యట్లునిన్నుగూడ వాసించిభ్రమసితి॥
రమ్య 54

ఆ॥వె ఎన్నివన్నె చిన్నె లున్న నీనామమ్ము। బఠనసేయకు
న్న ఫలమునున్న। పుట్టపై నిగొట్టఁబోలియునే సర్వం
బు॥ రమ్య 55

ఆ॥వె రవికిన్నైన దెలియ తానట్టిచోటులు। కవికి దెలియ నం
దుగ్గా దెబుధులు। అల్లనీదుతత్త్వ మరయు టేవిధినా
కు॥ రమ్య 56

ఆ॥వె. గాలిమేఘములనుదూలఁగొట్టినకేలి। నీదుకరుణచే
తనాదుదురిత। పుంజమెల్ల వేగఁబోఁదోలు మో దేవ॥
రమ్య 57

ఆ॥వె. కులుచ జేయు లేమి గొప్పమానిస్వినైన। బలిని వే
డఁబోవుపట్లమున్న। నీవు వామనుఁడ వై వెలయుటే
సాక్షి॥ రమ్య 58

ఆ॥వె. నిర్ధనుండపిదప నిర్దయుండను బాప। కర్తఁ జేయు
వాఁడఁగలుషమతిని। కాముకుండనెట్లు కరుణించెదో
మీఁద॥ రమ్య 59

ఆ॥వె. రామరామయనుచు ప్రేమమీఱఁగనిన్ను। పిలుచు
చున్న కొంది పలుకవేల?। భక్తజనులపాలి వాడవే
మో? నీవు॥ రమ్య 60

ఆ॥వె. పతితపావనుఁడవు పాలలోముంచుము। నీళ్లలోన
ముంచునీదె భార। మనుచునీదుదయను బ్రార్థించినా
డను॥ రమ్య 61

ఆ॥వె. ముందొసంగి వెన్కఁగుందుచుండెడి భూమి। నేత
గొల్వుమనుచుధాతనెన్ను। దుటనువ్రాసె నేసితుడి
చివేయుముదాని॥ రమ్య 62

ఆ॥వె. రక్తిముక్తినిచ్చు శక్తులుగలవిందు। సరసుఁడవు
గ్రహించుశక్తిగలదు। నీకు గానరసము గ్రైకొమ్ముదీస
ను॥ రమ్య 63

ఆ॥వె. పండితుండఁగాను పామరుండను దేవ। భక్తిలేదు
యుక్తిశక్తిగాని। క్రూరుఁడనక నన్నుఁగూర్మిచే ర
క్షించు॥ రమ్య 64

ఆ॥వె. దుష్టబుద్ధిచేతదూషణమ్ములుకొన్ని। తావులందుఁ
జేర్చితప్పుత్రోవఁ। ద్రొక్కనాడ వానిలెక్కపెట్టకు
మయ్య॥ రమ్య 65

ఆ॥వె. శతకమొకటి నేను సల్పినీపేరునఁ। గృతియొసంగి
నాఁడఁగృపనుదీని। నందుకొనినజాలున దెనాకుఁబదివే
లు॥ రమ్య 66

ఆ॥వె. చిన్నపిల్లలాడు కొన్నమాటల రీతిఁ। గవిత నేనుజె
ప్పఁగడఁగినాఁడ। నీదు కరుణచేత నిక్కంబుసుమ్మిది
రమ్య 67

ఆ॥వె. బింకములనుబల్కజంకనుగానినే। ననగనెంతనీకు
హరి ముకుంద। పిల్లలాడు మాట లెల్ల రుచింపవే॥
రమ్య 68

ఆ॥వె. కఫము వాతములును గప్పియుండినవేళ। దలఁపఁగ
లనో నిన్నుఁ దలఁచలేనో। కానయిపుడె నిన్నుఁ గనుభ
క్తిమతినియుంతు॥ రమ్య 69

ఆ॥వె. చపలమునసంగానికి పఱు మొఱుంగను। గొప్ప కాదు
నిజముఁ జెప్పినాఁడ। గృపణుఁడనక నన్నుఁ గృపఁజూచి
రక్షించు॥ రమ్య 70

ఆ॥వె. కర్మలెల్లఁ జేసికడకు రామార్పణం। బనుచుఁ బెద్దలె
ల్ల నాడుటరసి। వేల్పు పెద్దననుచు వేడితి నిను దేవ॥
రమ్య 71

ఆ॥వె. నీదు పేరు పెట్టినిత్యంబుఁ దనయుని। పిలచినట్టిఖలుని
ప్రియుఁడటంచు। నెంచినట్లు నన్ను నెంచకూడదట
య్య॥ రమ్య 72

ఆ॥వె. చిన్నతనము చేతగొన్నాళ్లుగడపితి। వెనుక మోహ
వార్ధిమునుగుచుంటిఁ। గానినీదుభక్తిఁ గన్నైతినో దే
వ॥ రమ్య 73

ఆ॥వె। వర్ణనంబుఁ జేసెవాల్మీకిమునినీదు। సచ్చరిత్రమెల్ల
సరసఫణితి। నట్లు చేయనాకు నెట్లౌను శక్యంబు॥
రమ్య 74

ఆ॥వె. దొంగబుద్ధులన్ని తొలఁగంగఁ జేయుచు। భంగపా
టులెల్లపారదోలి। నీదుభక్తి నాకు నెమ్మితో నొసఁగు
ము॥ రమ్య 75

ఆ॥వె. కావ్యనాటకాదిగ్రంథంబులెఱుఁగను। కవిత నేను
జెప్పఁగడఁగినాఁడఁ। బ్రోవు మన్న వానిఁబ్రోచుటర్థ
ర్మంబు॥ రమ్య 76

ఆ॥వె. బుద్ధిచేత నిన్నుఁబొడగాంతునన్నను। చపలబుద్ధి
నాకుసంభవించె। నట్టి చపలబుద్ధి నెట్టులద్రోచెదో॥
రమ్య॥ 77

ఆ॥వె. నీదుభక్తులెల్ల మోదంబుతోనిన్నుఁ। జేరిరనుచు
నేనుచింత జేసి। వేడుకొంటిగాన వేడ్కతోదయఁజూ
డు॥ రమ్య 78

ఆ॥వె. నమ్మినాఁడనిన్ను నామదిలోపల। నెమ్మిలోడనన్ను నే
లుమయ్య। తండ్రిబ్రోవకున్నఁదనయునిగతియేమి?॥
రమ్య 79

ఆ॥వె. పాపములనుగొట్టువాఁడవీవనినమ్మి। ధైర్యమందు
చుంటిదానవారి। యట్టిధైర్యమునకు హానిరానీయ
కు॥ రమ్య 80

ఆ॥వె. కోరికలనుగోరువారికి ఫలమిచ్చి। యేనుఁగోరనా
కునీయకున్కి। నీవు దగునటయ్య నిర్మలాత్ముఁడవ
య్య॥ రమ్య 81

ఆ॥వె. దాతృతాగుణంబు తప్పకకలదునీ। కనుచు డెంద
ము౦దు నెనరుతోడ। వేడుకొంటినన్ను పీడకుమోదే
వ॥ రమ్య 82

ఆ॥వె. వనితయును గవిత్వమును దమొవలచి వ। చ్చినఁబ
సందుగాఁగఁదనరుచుండు। సరవిఁబట్టలాగి సరసంబు
విరసమౌ॥ రమ్య 83

ఆ॥వె. కవితయొట్టులున్నఁగానిమీఁదను। భక్తియున్న
జాలుముక్తిగలుగు। చేయుకుపంకమైన చెడిపోవునతి
పి॥ రమ్య 84

ఆ॥వె. నోరునొవ్వవేయి కారుమాటలబల్క। ఫలితమే
మిగలదుభక్తితోడ। నీదునామమంత్రమేఁదలంచెద
నింక॥ రమ్య 85

ఆ॥వె. చెడ్డవారితోడఁజెలిమిజేయుటకన్న। దొడ్డవారితో
డచెడ్డమేలు। గానమంచిచెడ్డలైనమేల్మితోడ॥
రమ్య 86

ఆ॥వె. కావుకావుమనుచుకాకాసురుడుమున్ను। శరణవే
డవానిఁగరుణతోడ। గావలేదె నన్నుఁగావుమాతీరు
న॥ రమ్య 87

ఆ॥వె. దిక్కునీవటంచుమ్రొక్కెదనీపాద। సరసిజముల
కేపుశిరముసోక। గాననన్నునీవుకరుణింపుమోదేవ॥
రమ్య 88

ఆ॥వె. తానుగూర్చుధనముధనికులకొసగుచు। బీదజనుల
పట్లభేధముంచు। దాతలెందరైనఁదలపనీసరివారె॥
రమ్య 89

ఆ॥వె. నీవు మున్ను బతితపావనబిరుదంబుఁ। దాల్చువేళ న
న్నుఁ దలపవైతి। విపుడుచింతిలంగ నేమిలాభము దే
వ॥ రమ్య 90

ఆ॥వె. సర్వమయుఁడ వీవు సర్వేశ్వరుఁడ వీవు। దాత వీవు త
లపఁ దండ్రి వీవు। గురుఁడ వీవు నన్నుఁ గరుణింపుమో దే
వ॥ రమ్య 91

ఆ॥వె. గుంపుగుంపుగూడి కోటానకోటులు। భక్తజనులు
నిన్నుఁ బ్రస్తుతించు। గారణంబు చేతఁ గనవైతి ప్రాణ
న్ను॥ రమ్య 92

ఆ॥వె. కలిమినాఁడు నరుఁడు కన్గానకుండును। లేమినాఁడొ
సంగలేక యుండు। కలిమి లేమి లేని కాలంబు కలుగు
నా॥ రమ్య 93

ఆ॥వె. నిన్ను జూడనట్టి కన్నులు కన్నులు। గావు దాని నెట్లు
గనఁగవచ్చు। శరణు శరణు శరణు కరుణింపుమో దే
వ॥ రమ్య 94

ఆ॥వె. కవిని గాన వ్రాయఁగడఁగితి నొకకొన్ని। పద్యము
లను నేను భక్తితోడ। నీదు మహిమ లెన్న నాకుతరం
బానె॥ రమ్య 95

ఆ॥వె. చిలుకనైనఁ బెంచి పలుకులు నేర్పుచో। రామరా
మయనుచుఁ బ్రేమమీఱ। నుచ్చరింపఁ దాన నొన
గూడునఁటముక్తి॥ రమ్య 96

ఆ॥వె. దండమిడినమాత్ర దాసునితప్పులు। గాసిఁబోవ్రన
నెంచువాఁడు కలఁడు। బ్రోవుమయ్య నన్ను మొక్కి యే
బదివేలు॥ రమ్య 97

ఆ॥వె. కామితార్థములను గనువేగ సమకూర్చ। నీకు
బోలు దాత నెన్న నరుదెమో। ఘనవిపులగాత్ర కింజాపతి
నేత్ర॥ రమ్య 98

ఆ॥వె. భరతునకును బ్రోలెంబరగ సుగ్రీవునకు। కునకు
నకువిను తరాజ్య। పదవులొసగితంచి దాసులగాన
ఁబిపితి॥ రమ్య 99

ఆ॥వె. అనుజతనుజమిత్ర జనకతనూజాది। యుక్తుఁడై
తోడ నతిముదమున। నోలగంబు సేయుచుండ నిన్
మొక్కెద। రమ్యసుగుణసాంద్ర రామచంద్ర॥ 100

సంపూర్ణము.

శ్రీ రామార్పణమస్తు.

శుద్ధపత్రిక.

పద్యము.	తప్పు.	ఒప్పు.
1	చూవి	చూలి.
35	లోపంమ్ము	లోపమ్ము.
39	నెతల	నెడల.
54	బ్రమసితి	భ్రమసితి.
61	బ్రార్దించి	బ్రార్థించి.
79	నెమ్మిలోడ	నెమ్మితోడ.